నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
22 మే 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986



# ఇంటర్‌తో త్రివిధ దళాల్లో కొలువులు

## ఎన్‌డీఏ & ఎన్ఏ(II) - 2024

**ఇంటర్ పాసయ్యారా?**
**త్రివిధ దళాల్లో చేరాలనుకుంటున్నారా?**
**దేశ సేవ, భద్రమైన కొలువుతో నిత్యనూతనంగా ఉండే కొలువు కోసం చూస్తున్నారా అయితే ఆలస్యమెందుకు ఈ ప్రకటన మీ కోసమే.**
**త్రివిధ దళాల్లో లెఫ్టినెంట్ హోదా కొలువుల కోసం చదివించి, ఆ తర్వాత వాటిలో కొలువులనిస్తారు. వీటన్నింటి సమాహారమే ఎన్‌డీఏ &ఎన్ఏ-2024 నోఫికేషన్.**
**ఆ వివరాలు సంక్షిప్తంగా...**

- **వయస్సు:** 2006, జనవరి 2 నుంచి 2009, జనవరి 1 మధ్య జన్మించిన వారు అర్హులు.
- **అర్హతలు:** అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- ఎన్‌డీఏ ఆర్మీ వింగ్ కోసం ఏ బ్రాంచీలోనైనా ఇంటర్ లేదా 10+2 కోర్సు ఉత్తీర్ణత.
- నేవల్, ఎయిర్‌ఫోర్స్ అకాడమీలకు, 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీం కోసం - ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

**నోట్:** ఇంటర్ సెకండియర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ సమయానికి అర్హత సర్టిఫికెట్స్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం:**
**రెండు దశల్లో ఉంటుంది.**
1. రాతపరీక్ష
2. ఇంటెలిజెన్స్ టెస్ట్, పర్సనాలిటీ టెస్ట్

**రాతపరీక్ష:**
- మొత్తం 900 మార్కులకు ఉంటుంది. మ్యాథ్స్ - 300 మార్కులు (రెండున్నర గంటలు), జనరల్ ఎబిలిటీ టెస్ట్ - 600 మార్కులు (రెండున్నర గంటలు). దీనిలో జనరల్ నాలెడ్జ్‌కు 400 మార్కులు, ఇంగ్లిష్‌కు 200 మార్కులు కేటాయించారు.
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.33 మార్కులు కోత విధిస్తారు.
- రాతపరీక్షలో అర్హత సాధించినవారికి సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) ఇంటెలిజెన్స్, పర్సనాలిటీ టెస్ట్‌లను నిర్వహిస్తుంది.

### ఎన్‌డీఏ & ఎన్ఏ (II)-2024 ఖాళీల వివరాలు

- మొత్తం ఖాళీలు - 404
- నేషనల్ డిఫెన్స్ అకడామీలో (154వ కోర్సు) - 370 ఖాళీలు. వీటిలో..
- ఆర్మీలో - 208, నేవీలో -42, ఎయిర్‌ఫోర్స్‌లో - 92 ఖాళీలు, గ్రౌండ్ డ్యూటీస్ (టెక్)-18, గ్రౌండ్ డ్యూటీస్ (నాన్ టెక్)-10 ఖాళీలు ఉన్నాయి.
- ఇండియన్ నేవల్ అకాడమీ కోర్సు (116వ కోర్సు) (10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీం) - 34

**నోట్:** కోర్సు 2025 జూలై 2 నుంచి ప్రారంభమవుతుంది.




**స్టేజ్-1**
- ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ (ఓఐఆర్) టెస్ట్, పీపీ&డీటీలను నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించిన వారికి స్టేజ్-2కు ఎంపిక చేస్తారు.

**స్టేజ్-2**
- ఇంటర్వ్యూ, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్ టాస్క్స్, సైకాలజీ టెస్ట్, కాన్ఫరెన్స్. వీటిని నాలుగురోజుల పాటు నిర్వహిస్తారు.
- ఈ మూడు టెస్ట్‌ల ద్వారా అభ్యర్థి పర్సనాలిటీని అంచనా వేసి మార్కులు వేస్తారు. అభ్యర్థులను నిశితంగా అన్ని కోణాల్లో పరిశీలించడమే ఈ టెస్ట్‌ల ముఖ్య ఉద్దేశం.

**తుది ఎంపిక:** రాతపరీక్ష, ఎస్ఎస్‌బీ నిర్వహించిన టెస్ట్‌ల్లో వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. అనంతరం వైద్యపరీక్షలు, అభ్యర్థి ప్రాధాన్యాలను పరిగణలోకి తీసుకొని సంబంధిత విభాగాలకు ఎంపిక చేస్తారు.

**శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు వారు ఎంచుకొన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో నాలుగు సంవత్సరాల కోర్సుల్లో చేర్చుకొంటారు. మొదటి రెండున్నరేండ్లు అందరికీ ఒకే రకమైన శిక్షణనిస్తారు. మిగతా ఏడాదిన్నరలో సంబంధిత ట్రేడ్‌లో శిక్షణ ఇస్తారు.
- ఆర్మీ క్యాడెట్స్ - బీఎస్సీ/బీఎస్సీ (కంప్యూటర్స్)/బీఏ
- నేవల్ క్యాడెట్స్- బీటెక్ డిగ్రీ
- ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్- బీటెక్ డిగ్రీ/బీఎస్సీ లేదా బీఎస్సీ (కంప్యూటర్)
- ఇండియన్ నేవల్ అకాడమీలో నాలుగేండ్ల పాటు అకడమిక్, ఫిజికల్ శిక్షణను ఇస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నేవల్ అకాడమీ బీటెక్ డిగ్రీ ప్రదానం చేస్తుంది.
- ఆర్మీ అభ్యర్థులకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో, నేవల్ క్యాడెట్స్‌కు కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో, ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్ గ్రౌండ్ డ్యూటీ, నాన్ టెక్ స్ట్రీమ్‌లకు హైదరాబాద్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో, గ్రౌండ్ డ్యూటీ- టెక్నికల్ స్ట్రీమ్ వారికి బెంగళూరులోని ఎయిర్ ఫోర్స్ టెక్నికల్ కాలేజీలో శిక్షణనిస్తారు.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 6
- **పరీక్షతేదీ:** సెప్టెంబర్ 1
- **పరీక్ష కేంద్రాలు:** రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్
- **వెబ్‌సైట్:**http://www.upsc.gov.in